


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 330 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 26 ఫిబ్రవరి 2025 | వెల : 4/-




## నయవంచన ఎక్కువ కాలం సాగదు

- పళనిస్వామిపై పన్నీర్ సెల్వం ఫైర్
- రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారు
- ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారు
- ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుంది

## మార్చి ఒకటి నుంచే రేషన్ కార్డులు జారీ



గుడ్ న్యూస్ చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్..

ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు.

## పాక్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి

- 'ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటు వేయండి..
- పాకిస్తాన్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి'
- "బీఆర్ఎస్ కులగణనకు అనుకూలం
- బీఆర్ఎస్ 51 శాతం బీసీ జనాభా, కాంగ్రెస్ చేస్తే 46 శాతం లెక్క..
- ఎవరిది తప్పు.. ఎవరిది ఒప్పు..?.



కరీంనగర్

'ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటు వేయండి.. పాకిస్తాన్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి' అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ గెలిచి నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలు తీర్చుతున్నాం. అల్ఫోర్స్ వార్షికోత్సవ సభలాగా నిన్నటి సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ ఉంది" అంటూ ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ కులగణనకు అనుకూలం. బీఆర్ఎస్ 51 శాతం బీసీ జనాభా, కాంగ్రెస్ చేస్తే 46 శాతం లెక్క.. ఎవరిది తప్పు.. ఎవరిది ఒప్పు..?. 12 శాతం ముస్లిం జనాభాకు, 10 శాతం రిజర్వేషన్ ఇస్తే.. 80 శాతం లాభం వారికే జరుగుతుంది. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్, కారు రేస్ కేసుల్లో సీబీఐ విచారణ ఎందుకు కోరట్లేదు. సీబీఐ విచారణ కోరండి, మేము అరెస్టు చేస్తాం. ప్రభాకర్ రావు పారిపోయేందుకు సహకరించింది - మిగతా3లో

## ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్

- తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం
- హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని
- "రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది.



హైదరాబాద్

ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను - మిగతా3లో



## ఆ విషయం నిరూపించాలి..

- రేవంత్‌కు కిషన్‌రెడ్డి మాస్ సవాల్
- అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హోరెత్తించారు..
- ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారు.
- అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్..
- అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదు

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదన్నారు. అధికారంలోకి రాగానే ఆయన వైఖరి మారిందన్నారు కిషన్ రెడ్డి. అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హోరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. 'బీజేపీ నేతలు, బీజేపీ రాష్ట్ర - మిగతా3లో



## 2 రోజుల్లోనే రూ. 30 కోట్ల పెట్టుబడులు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు
- ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారు.
- ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందింది
- గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయి
- రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుంది

## ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషీయల్ కమిషన్ ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు
- తాజా ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం
- ఇంతకు ముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదు,
- తాజా ప్రమాదాలపై న్యాయ కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషీయల్ కమిషన్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదంపైన అందుకు బాధ్యులైన వారిపైన విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా - మిగతా3లో



## ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా ఫస్ట్!

యాక్సెస్ నౌ నివేదికలో వెల్లడి

సైనిక దేశాల్లో మయన్మార్ టాప్



## అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!

- హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ
- గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం
- సుదూర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం.
- ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది.



## గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది

- తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యత్తులో కొత్త ప్రయాణానికి శ్రీకారం
- ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారు
- దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోంది
- అసోం బిజినెస్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

# ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా ఫస్ట్!

ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా వరుసగా ఆరో ఏడాది టాప్‌లో నిలిచింది. ఎక్కువసార్లు ఇంటర్నెట్ సేవలు నిలిపివేసిన ప్రజాస్వామ్య దేశాల్లో మనమే ముందున్నాం. డిజిటల్ హక్కుల సంస్థ యాక్సెస్ నౌ తాజా నివేదిక ప్రకారం.. గతేడాది అంటే 2024లో వేర్వేరు కారణాలతో మనదేశంలో 84 సార్లు ఇంటర్నెట్ ఆపేశారు. అయితే 2023తో పోల్చుకుంటే భారత్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్లు బాగా తగ్గాయి. 2023లో 116 సార్లు ఇంటర్నెట్ ఆపేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాలు ఉన్న 54 దేశాల్లో గతేడాది 296 పర్యాయాలు ఇంటర్నెట్ సేవలపై షట్‌డౌన్ విధించడం జరిగింది. 2023లో 39 దేశాల్లో 283 సార్లు ఇంటర్నెట్ నిలివేసిన ఘటనలు నమోదయ్యాయి.

భారత్ కంటే మయన్మార్‌లో ఎక్కువ సార్లు ఇంటర్నెట్ సేవలు నిలిపేశారు. 2024లో అక్కడ 85 పర్యాయాలు ఇంటర్నెట్ బంద్ చేశారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వం ఉందన్న విషయం మనందరికీ గుర్తుండే ఉంటుంది. అందుకే అక్కడ పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక మన దాయాది దేశం పాకిస్థాన్‌లో 21 సార్లు ఇంటర్నెట్ నిలిపివేసింది. ఆ దేశ చరిత్రలో ఇన్నిసార్లు ఇంటర్నెట్ షట్‌డౌన్ చేయడం ఇదే ప్రథమం. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా 19 పర్యాయాలు ఇంటర్నెట్ రాకుండా చేసింది. ఇందులో ఏడు సార్లు ఉక్రెయిన్‌లోనే ఇంటర్నెట్ ఆపేసింది. యుద్ధం, హింసాత్మక ఘటనల కారణంగా 2024లో ప్రపంచవ్యాప్తంగా 11 దేశాల్లో 103 సందర్భాల్లో ఇంటర్నెట్ బంద్ చేశారు.

**మణిపూర్‌లో అత్యధికం**

మనదేశంలో గతేడాది కేంద్రపాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాల్లో కనీసం ఒకసారైనా ఇంటర్నెట్‌ను నిలిపివేయడం జరిగింది. కల్లోలిత మణిపూర్‌లో అత్యధికంగా 21 పర్యాయలు ఇంటర్నెట్ సేవలను ఆపేశారు. హరియాణా(12), జమ్మూకశ్మీర్(12) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆందోళన కార్యక్రమాలతో 41 సార్లు, మతఘర్షణలతో 23 సార్లు, ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల సమయంలో ఐదు పర్యాయాలు ఇంటర్నెట్ నిలిపివేశారు. తరచుగా ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిజిటల్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం ఇండియా చేస్తున్న ప్రయత్నాలకు ఇలాంటి చర్యలు విఘాతం కలిగిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత దేశం ఇటీవల ప్రవేశపెట్టిన టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023,టెలికాం సస్పెన్షన్ రూల్స్ 2024 గురించి కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయానికి గల కారణాలను సమీక్షించడానికి చట్టంలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాంగాలు లేవని విమర్శకులు వా దించారు. కూడా ఆయన నివేదిక ఆందోళనలను లేవనెత్తింది, ఇది 1885 టెలిగ్రాఫ్ చట్టం నుండి వలసరాజ్యాల కాలం నాటి నిబంధనలను నిలుపుకుంది. షట్‌డౌన్ ఆర్డర్‌లను సమీక్షించడానికి చట్టంలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాంగాలు లేవన్న విమర్శలు బలంగా వినిపించాయి.




# గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది

**గౌహతి :** అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వ శర్మ పాలనలో అసోం రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయిందన్నారు. ఆ విధంగా దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోందని తెలిపారు. మంగళవారం రాజధాని గౌహతిలో అడ్వాంటేజ్ అసోం 2.0 బిజినెస్ సమ్మిట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యతులో కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టాయన్నారు. అందులోభాగంగా అసోం పురోగతి.. ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలుస్తోందన్నారు. ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఆ సమయంలో ఈ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి విలువ రూ. 2.75 లక్షల కోట్లు ఉండగా.. నేడు అది రూ. 6 లక్షల కోట్లకు చేరుకొందని ప్రధాని నరేంద్ర మోదీ గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు.

అలాగే బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధిని సైతం ఆయన విపులీకరించారు. 2014కు ముందు అసోంలోని బ్రహ్మపుత్ర నదిపై మూడు బ్రిడ్జిలు మాత్రమే ఉండేవని. కానీ గత పదేళ్లలో ఈ నదిపై నాలుగు కొత్త బ్రిడ్జిలు నిర్మించామని తెలిపారు. ఇక గత యూపీఏ హయాంలో అంటే.. 2009 నుంచి 2014ల మధ్య అసోంకు రూ. 2,100 కోట్ల మేర రైల్వే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే.. ఎన్డీయే ప్రభుత్వ పాలనలో ఆ కేటాయింపులు కాస్తా రూ.10 వేల కోట్లుకు చేరుకుందని ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన అసోంలో వివిధ మార్గాల్లో విమాన సర్వీసులు సైతం భారీగా పెరిగాయన్నారు. గతంలో యూపీఏ హయాంలో కేవలం 7 మార్గాల్లోనే విమానాలు నడిచేవని.. కానీ ప్రస్తుతం 30 మార్గాల్లో విమాన సర్వీసులు నడుస్తున్నాయని ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారు. భారత్‌లో దాదాపు 50 శాతానికి పైగా సహజ వాయువు అసోం నుంచే లభిస్తోందని గుర్తు చేశారు. దీంతో ఈ రాష్ట్రంలోని రిఫైనరీల కెపాసిటీని గణనీయంగా పెంచామన్నారు.

అలాగే రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, గ్రీన్ ఎనర్జీ తదితర రంగాలు దూసుకు పోతున్నాయని తెలిపారు. పశ్చిమ భారతావనిలో అసోం అతిపెద్ద తయారీ హబ్‌గా మారేందుకు మరెంతో కాలం పట్టదని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకోసం అసోంకు కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని మోదీ స్పష్టమైన హామీ ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అసోం ఆర్థికంగా పురోగమించిందని తెలిపారు. అందుకు తేయాకు, సహజ వాయువులు, హైడ్రోకార్బన్ పుష్కలంగా ఉండేవని.. ఆ యా రంగాల నుంచి వచ్చే ఆదాయం కారణంగా.. జాతీయ ఆర్థికాభివృద్ధిలో అది 4 శాతంగా ఉండేదన్నారు. ఈ సమ్మిట్‌కు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, రిలయన్స్ సంస్థ సీఎండీ ముఖేష్ అంబానీ, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదాని, వేదాంత సంస్థ గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్‌తోపాటు జేఎస్‌డబ్ల్యూ గ్రూప్స్ సీఎండీ సజ్జన్ జిందాల్ తదితరులు హాజరయ్యారు. అలాగే పలువురు కేంద్ర మంత్రులు, వివిధ దేశాల రాయబారులతోపాటు దాదాపు 60 దేశాలకు చెందిన ప్రతినిధులు సైతం ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.



# ఏడాది ముందే నుంచి ఎన్నికల హడావిడి

**చెన్నై :** తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్? ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం. దశాబ్దాలుగా అక్కడ రుజువైన అనుభవాలెన్నో? డీఎంకే ని దశాబ్దాలుగా బలమైన పార్టీగా నడిపిన శక్తిగా చెప్పబడే దివంగత కరుణానిధి మొదలు.. అంతటి కరుణానిధి తో విభేదించి సొంత పార్టీని స్థాపించి సక్సెస్ కొట్టిన అప్పటి సంచలన హీరో ఎం.జి.రామచంద్రన్.. కీలక బాధ్యతలు చేపట్టిన జయలలిత ఎంజీఆర్ మరణానంతరం పార్టీని లీడ్ చేసి దశాబ్దాన్నరకి పైగా పార్టీని సక్సెస్ చేయగలిగారు.. ఆ తర్వాత నటుడు విజయ్ కాంత్ కూడా పార్టీని స్థాపించి కొంతమేర తన ప్రభావం చూపగలిగారు.. అయితే దశాబ్దాలుగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా నేరుగా రాజకీయాల్లోకి వస్తారని బలమైన చర్చ జరిగిన ఆయన మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. 90వ దశకంలో డీఎంకేకి రజనీకాంత్ మద్దతు ఇచ్చిన సమయంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. 2011లో రజనీకాంత్ ఏడీఎంకేకి ఓటు వేస్తూ ఉన్న దృశ్యాలు నిమిషాల్లో వైరల్ గా మారాయి.. ఆ ఎన్నికల్లో తన మద్దతు జయలలిత నేతృత్వంలోని ఏడీఎంకేకు ఇచ్చారన్న సంకేతాలు వెళ్లాయి.. అయితే రాజకీయంగా జయలలితతో నేరుగా రజనీకాంత్ కు ఎప్పుడూ విభేదాలు మాత్రమే చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. ఇద్దరి మధ్య చెప్పలేనంత వైరం అనేది ఎప్పుడు ఉండనే ఉండేది.. అవి తమిళనాడు మొత్తం తెలిసిన విషయమే.. 2017లో రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖాయమని వార్తలు వచ్చాయి అభిమానులతో వరుస సమావేశాలు కూడా జరిగాయి.. కానీ ఉన్నటువంటి రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన ప్రకటించిన పరిస్థితిని కూడా చూశాం..రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదన్న ప్రకటన తర్వాత విజయ్ రాజకీయాల్లోకి వస్తారని చర్చ జరిగింది.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి రావడమూ జరిగింది. నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకె సొంతంగా కూటమిని ఏర్పాటు చేస్తుందా లేదా ఉన్న బలమైన పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందా అన్నది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.. కానీ మొత్తానికైతే మాత్రం రాజకీయాల్లో తానేంటో చూపించాలన్న కసితో మాత్రం విజయ్ రాజకీయం చేస్తున్నట్టు తాజా పరిస్థితులు చెబుతున్నాయి. ఇక విజయ్ కంటే ముందే పార్టీని స్థాపించిన నటుడు కమలహాసన్ 2021లో పోటీ చేసి సత్తా చాటలేదు.. అయినా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో డీఎంకె కూటమికి కమలహాసన్ మద్దతు ఇచ్చారు.. డీఎంకే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. కమల్ హాసన్ కు డీఎంకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.. త్వరలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో తొలి స్థానం కమల్ కు ఇచ్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.. దీంతో డీఎంకేకి కమలహాసన్ దగ్గరగా ఉండడం అనేది క్లారిటీగా ఉన్న అంశం. ఇక నటుడు రజనీకాంత్ ఒకప్పుడు డిఎంకెకి మద్దతు ఇవ్వడం ఆ తర్వాత తాను వేసిన ఓటు ద్వారా ఏటీఎం కేకే మద్దతుగా ఉన్నానన్న సంకేతాలు ఇవ్వడం ఒకసారి తీవ్రంగా చర్చ జరిగింది. రెండింటికి మించి ప్రధాని నరేంద్ర మోడీతో రజనీకాంత్ కు మంచి సాన్నిహిత్యం ఉంది. ప్రస్తుతం తమిళనాడులో జయలలిత మరణం తర్వాత మూడు ముక్కలుగా చీలిపోయిన ఏడిఎంకేని ఒక తాటిపైకి తెచ్చి కూటమిగా ఏర్పాటు చేసి ఎలాగైనా తమిళనాడులో అధికారం దక్కించుకోవాలనేది బిజెపి వ్యూహంగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా రజనీకాంత్ జయలలిత నివాసానికి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. జయంతి సందర్భంగా వెళ్లారని చెబుతున్నా.. జయలలిత భౌతికంగా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇంటికి వెళ్ళని రజనీకాంత్ ఇప్పుడు వెళ్లడం.. జయలలిత మేనకోడలితో మాట్లాడి జయలలితకు నివాళులర్పించడం అనేది ప్రస్తుతం రాజకీయంగా తీవ్రంగా చర్చ జరుగుతోంది. బిజెపి వేసుకున్న ప్లాన్ లో భాగంగా ఏడిఎంకేలో వివాదాలను దూరం చేసి అందర్నీ కలిపి బిజెపికి కలిసోచ్చేలా రజనీకాంత్ వ్యవహరిస్తున్నారా..? అన్న చర్చ కూడా జరుగుతోంది. డీఎంకేకి సినీ పరిశ్రమ నుంచి కమలహాసన్.. ఇక నటుడు విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసుకోగా.. రజినీకాంత్ ను ఏడీఎంకే అనుకూలంగా మార్చుకుంటుందన్న డిస్కషన్ కూడా జరుగుతుంది.. తమిళనాడులో ముగ్గురు బడా సినీ హీరోలు తలోదిక్కుగా ఉంటున్న తాజా పరిణామాలు ఇటు తమిళనాడులో.. అటు జాతీయ రాజకీయాల్లో మోస్ట్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.



## అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!




**న్యూఢిల్లీ:** ఢిల్లీ నుంచి జైపూర్(రాజస్థాన్) మధ్య దూరం 300 కిలోమీటర్లు ఉంటుంది. అంతటి దూరాన్ని నిమిషాల్లో చేరుకోగలిగితే ఎలా ఉంటుంది?.. ఇలాంటి హైస్పీడ్ ప్రయాణం కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ తొలి అడుగు వేసింది. ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది. హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ. గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం. సుదుర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం. అందుకే దీన్ని రవాణా వ్యవస్థలో హైపర్‌లూప్‌ను గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు. వందేభారత్ తర్వాత బుల్లెట్ రైల్ మీద దృష్టిసారించిన భారతీయ రైల్వే ఇప్పుడు మరో ఘనత వైపు అడుగులేస్తోంది. భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఐఐటీ మద్రాస్ సహకారంతో 422 మీటర్ల దూరం ఉన్న ట్రాక్‌ను రూపొందించారు. ఈ హైపర్‌లూప్ ప్రాజెక్టు వాస్తవరూపం దాలిస్తే అరగంటలోపే ఢిల్లీ నుంచి జైపూర్‌కు చేరుకోవచ్చన్నమాట. రోడ్డు, రైలు, నీరు, వాయు రవాణా మార్గాల తర్వాత ఫిఫ్త్ ట్రాన్స్‌పోర్టేషన్‌గా హైపర్‌లూర్‌ను చెబుతుంటారు. వాక్యూమ్ ట్యూబ్స్‌లో పాడ్స్ ద్వారా ప్రయాణమే హైపర్‌లూప్. గొట్టాల్లాంటి ఆ నిర్మాణాల్లో గాలి నిరోధకత.. పాడ్‌లను అధిక వేగంతో ప్రయాణించేలా చేస్తుంది. 2013లో ఇలాన్ మస్క్ ప్రచారంతో దీని గురించి ఎక్కువ చర్చ నడిచింది. అమెరికా, చైనా ఇలా చాలా దేశాలు ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉన్నాయి. ప్రధాన నగరాలను అనుసంధానించడం కోసమైనా హైపర్‌లూప్ టెక్నాలజీ వినియోగంలోకి తేవాలని యూఏఈ సైతం భావిస్తోంది.

## నయవంచన ఎక్కువ కాలం సాగదు..



మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నాడీఎంకే వరుస ఓటములు చవిచూడటానికి ఆ పార్టీలో కొనసాగుతున్న ఏక నాయకత్వమే కారణమని తమిళనాడు మరో మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం అన్నారు. జయ లలిత జయంతి సందర్భంగా మెరీనాబీచ్ కామరాజర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పన్నీర్ సెల్వం నివాళులు అర్పించారు. తన అనుచరులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పన్నీర్ సెల్వం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారని అన్నారు. ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుందని చెప్పారు. ఇప్పుడు ఏక నాయకత్వం వచ్చినప్పటి నుంచి పార్టీ ప్రతిష్ట క్రమంగా తగ్గుతూ వస్తోందని అన్నారు. అన్నాడీఎంకే పార్టీలోని సీనియర్ నేతలంతా పార్టీ నాశనమైనా పరవాలేదుగానీ ఏక నాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఇది మంచిది కాదని పన్నీర్ సెల్వం చెప్పారు. పార్టీలో నిరంకుశధోరణి పెరుగుతోందని ఆరోపించారు. పార్టీ నుంచి విడిపోయినవారిందరినీ కలుపుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే అన్నాడీఎంకే గెలిచి అధికారంలోకి వస్తుందని అన్నారు. అయితే ఆ దిశగా పార్టీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని ఓపీఎస్ వ్యాఖ్యానించారు. ఓపీఎస్ వ్యాఖ్యలను పళనిస్వామి తిప్పికొట్టారు. 'తోడేలు, గొర్రె పిల్ల కలిసి సాగుచేస్తే మంచి పంట దిగుబడి వస్తుందా..? నమ్మకస్తుడు, రాజద్రోహి ఒకేచోట ఉండగలరా..? మీరు చెప్పింది జరగడం అసాధ్యం' అని పన్నీర్ సెల్వం పేరును ప్రస్తావించకుండా పళని స్వామి వ్యాఖ్యానించారు. అందుకు పన్నీర్ సెల్వం కూడా పళనిస్వామి పేరును ప్రస్తావించకుండానే.. జయలలితకు అత్యంత నమ్మకస్తుడిని తానేనని, అసలు అన్నాడీఎంకే తనదే అవుతుందని, నీ నయవంచన ఎక్కువకాలం సాగదని కౌంటర్ ఇచ్చారు.

## నరేందర్ రెడ్డికి మద్దతు పలికిన డేటా రాష్ట్ర కార్యవర్గం

**కామారెడ్డి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ను కామారెడ్డి పట్టణంలో డిజబుల్,టీచర్ అసోసియేషన్ డేటా రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించుకొని హైదరాబాద్ లో జరిగిన తీర్మానం మేరకు కరీంనగర్,మెదక్,నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు. షబ్బీర్ అలీతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని డేటా అధ్యక్షులు జంగం శ్రీశైలం తెలిపారు.

## గుడిమల్కాపూర్ సంగీత,నృత్య కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు :

**అన్నమాచార్య ప్రభుత్వ సంగీత,నృత్య కళాశాల ప్రిన్సిపాల్ కే.వరలక్ష్మి**



**మెహదీపట్నం,ఫిబ్రవరి 25** ఏడాది నుండి సర్టిఫికెట్,డిప్లొమా కోర్సులను గుడిమల్కాపూర్ లోని అన్నమాచార్య ప్రభుత్వ, సంగీత,నృత్య కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని విశ్వవిద్యాలయం ఉత్తర్వులు జారీ చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ కే.వరలక్ష్మి తెలిపారు. కళాశాలలో ఈ ఏడాది 25 నుండి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విశ్వవిద్యాలయం రిజిస్టార్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ కోర్సులకు మార్చి మూడో తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించటానికి విశ్వవిద్యాలయం అనుమతించిందని ఆమె పేర్కొన్నారు. సర్టిఫికెట్ కోర్సుకు రూ. 4500 వేలు,డిప్లొమా కోర్సుకు రూ.4800 వేలు ఫీజు చెల్లించి కళాశాలలో దరఖాస్తు సమర్పించాలన్నారు. సంగీత,నృత్య కోర్స్ చదువుకునే విద్యార్థులందరికి అందుబాటూల్ ఉండే విధంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుక్న్న రిజిస్టార్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంచాలకులు,సాంస్కృతిక శాఖ అధికారులకు అన్నమాచార్య ప్రభుత్వ సంగీత,నృత్య కళాశాల ప్రిన్సిపాల్ కే వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహాశివరాత్రి విశిష్టత






మన ముఖ్యమైన పండుగల్లో మహా శివరాత్రి ఒకటి.ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రిగా జరుపుకుంటాం.ప్రతి నెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి.ఆవేళ కూడా ప్రార్థనలు చేసినప్పటికీ మహా శివరాత్రి మరింత ప్రత్యేకమైనది.దీన్ని అత్యంత విశిష్టమైనదిగా,పరమ పవిత్రమైనదిగా భావిస్తారు.శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం.ఉదయాన్నే లేచి తలస్నానం చేసి పూలూ ఫలాలతో శివునికి పూజ చేస్తారు.ఈరోజున ప్రతి దేవాలయమూ కిక్కిరిసి ఉంటుంది.ఇక శివాలయాల సంగతి చెప్పనవసరమే లేదు.ఇసుక వేస్తే రాలనట్టు భక్తుల రద్దీ కనిపిస్తుంది.అభిషేకాలు,పూజలతో పరమశివుని ఆరాధిస్తారు.భక్తుల పాలిట కల్పతరువు అయిన శివునికి ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు.రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి.పూజలు,భజనలతో శివనామం మారుమోగుతుంటుంది.ఈ పర్వదినాన లింగాష్టకం,శివ పంచాక్షరి జపిస్తారు.దీపారాధన చేసి,భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు.శివపార్వతుల కల్యాణం చేస్తారు.రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో,చింతనలో గడిపి,రాత్రి జాగారం చేస్తారు.శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం.

భక్తులు ఈరోజున పరమేశ్వరుని ఆరాధించడమే కాకుండా ఏ తప్పులూ చేయకూడదని,అబద్ధాలు చెప్పకూడదని విశ్వసిస్తారు.ఏడాది పొడుగునా ఏ పూజలూ చేయనివారు కూడా మహా శివరాత్రి నాడు ఈశ్వరుని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి.ఆఖరికి పాపాత్ములు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు.గుణనిధి కథ ఇందుకు సాక్ష్యం.శివుని ప్రసన్నం చేసుకోవడం చాలా తేలిక.అందుకే "భక్తవశంకర" అన్నారు.

బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన గుణనిధికి ఏ ఆచారాలూ పట్టవు.దుర్గుణాలన్నీ అలవరచు కుంటాడు.అన్ని విధాలుగా పతనమైన అతను మహా శివరాత్రి నాడు కావాలని కాకున్నా,అన్నం దొరక్క ఉపవాసం ఉంటాడు.ప్రసాదం దొరుకుతుందనే ఆశతో దేవాలయానికి వెళ్తాడు.చీకటిలో కనిపించక అవసరం కోసం దీపం వెలిగిస్తాడు.జాగారంలో తూగుతున్న భక్తుల అలికిడికి భయపడి పారిపోబోయి అనుకోకుండా శివ సన్నిధిలో ప్రాణాలు విడుస్తాడు.ఆవిధంగా ముక్తి పొందుతాడు.అదీ సంగతి.శివరాత్రి మహత్యం అంతటిది.

మీ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు.

–గట్టు మహేష్ గౌడ్.
సీనియర్ జర్నలిస్ట్.
పెద్దపల్లి జిల్లా.
సెల్ : 8008398069.

# మల్లికార్జున స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి 25(సూర్యరేఖ)**ఓల్డ్ రామంతాపూర్ శివాలయంలో శివరాత్రి సందర్భంగా మంగళవారం రాత్రి రథోత్సవ వేడుక సాయంత్రం అంగ రంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది.మేడిపల్లి ప్రశాంత్ రెడ్డి,మేడిపల్లి విశాల్ రెడ్డి,ల అద్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ. భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ శివాలయం ఛైర్మెన్ నామ్ రాజీరెడ్డి, ధర్మకర్తలు సతీష్ గౌడ్,ముత్యాల జంగయ్య,మొగిలి లింగం, మింగ శోభ,బొడ్డు బాలయ్య, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్,లింగంపల్లి రామకృష్ణ, తావీడబోయిన గిరిబాబు,వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్,ఉపేందర్ రెడ్డి, సుందీప్, రుద్రాల నర్సింహా, షాగా శ్రీధర్,అరుణ్ సాయి, మెంగా రవి, జంగయ్య,బులెట్ అశోక్,భాస్కర్, సచిన్, నాగ మల్లయ్య, చింటూ, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం












**పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు,అధ్యాపకులు**

**విద్యార్థుల సమక్షంలో ఘనంగా చైర్మెన్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు**

**భువనగిరి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** విద్యాలయాలు సమాజ నిర్మాణానికి దోహదపడుతాయని,ఈ మేరకు సమాజ నిర్మాణంలో విజ్ఞాన్ ఒకేషనల్, జూనియర్ కళాశాల తన వంతు పాత్రను సంపూర్ణంగా నిర్వర్తిస్తుందని కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ లు తెలిపారు.విజ్ఞాన్ ఒకేషనల్,జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంచి విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థుల జీవన గమనానికి బాటలు వేయడం జరుగుతుందని వారు వ్యాఖ్యానించారు.విజ్ఞాన్ ఒకేషనల్,జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం స్థానిక వైయస్సార్ గార్డెన్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ విద్యార్థులు,సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వీడ్కోలు జరుపుకున్నారు.ఈ వీడ్కోలు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ మల్లికార్జున్,ప్రిన్సిపల్ బర్ల బిక్షంలతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ..విద్యా సంవత్సరానికి ముగించుకొని విద్యార్థులు కళాశాలను విడిచి వెళ్లడం బాధను కలిగిస్తుందన్నారు.కానీ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో ఇలాంటి ఎన్నో బాధలను అణచివేసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ విద్యార్థులకు కళాశాల తరపున అన్ని విధాలా అండగా నిలిచామని,ఈ యేడు వెళ్తున్న విద్యార్థులకు కళాశాల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.కోర్సు పూర్తయిన వారికి జాబ్ మేళా నిర్వహించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చూసుకునే బాధ్యతను తీసుకుంటానన్నారు.అనంతరం వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ..ఎలక్ట్రికల్ టెక్నాలజీ ఒకేషనల్ కోర్స్ పూర్తయిన విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సు లో డైరెక్ట్ గా రెండవ సంవత్సరంలో చేరవచ్చని,మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ కేవలం రెండు సంవత్సరాల లోనే పూర్తి చేయవచ్చని అన్నారు.ఒకేషనల్ ఎంఎల్ టి విద్యార్థులు ఎప్ సెట్ ద్వారా ఇంజనీరింగ్ లో చేరవచ్చని,ఎంపిహెచ్ డబ్ల్యు విద్యార్థులు బ్రిడ్జి కోర్స్ ద్వారా డిప్లమా ఇన్ ఫార్మసీ ఎప్ సెట్ ద్వారా ఫార్మసీలో అడ్మిషన్ పొందవచ్చునని,బీటెక్‌లో ఫార్మాసిటికల్ ఇంజనీరింగ్ బీటెక్ బయోటెక్నాలజీ,ఇటు డిగ్రీ,బిఎస్సి అటు పారామెడికల్ కోర్సులలో అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. ఉద్యోగం చేయాలనుకునేవారికి డైరెక్ట్ గా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు.కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ. క్రమశిక్షణ ఉన్నప్పుడు మాత్రమే మన భవిష్యత్తు బాగుంటుందని అన్నారు.ప్రిన్సిపల్ బర్ల బిక్షం మాట్లాడుతూ. విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కూడా ప్రథమ స్థానంలో ఉంటారని,జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులు ఒక్క మా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలని సాధిస్తుందని గర్వంగా తెలియజేశారు.అనంతరం చైర్మెన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు, అధ్యాపకుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ కు సన్మానం చేసి కేక్ కట్ చేయించి,విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు,శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు,విద్యార్థులు,కృషి ఐటిఐ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహ, నరేందర్,రాజు, వెంకటేష్,పూర్వ విద్యార్థులు ఆదిత్య,గణేష్ హత్య అనే నూతన సినీ హీరో, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**తహశీల్దార్ రజనీకుమారి**



**రామాయంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** మెదక్ ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రామాయంపేట తహశీల్దార్ రజనీకుమారి తెలిపారు.ఈ మేరకు రామాయంపేట తహశీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ..మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రులు ఉపాధ్యాయులకు కలిపి రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.పట్టభద్రులు 950 మంది,ఉపాధ్యాయులు 81 మంది ఓటర్లు నమోదై ఉన్నారని ఆమె తెలిపారు.పోలింగ్ సమయం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.పట్టభద్రులు,ఉపాధ్యాయులు తమ అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె తెలియపరచారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్స్,వాటర్ బాటిల్స్ పంపిణీ



**మందమర్రి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)**మందమర్రి మండలం దుబ్బపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాత బస్టాండ్ కు చెందిన మణికంఠ మెటల్ మర్చంట్ యజమాని అగుల్ల తిరుమలేష్,శ్రీవచ సేవ సంస్థ సభ్యులతో కలసి బాల బాలికలకు భోజనం ప్లేట్స్,వాటర్ బాటిల్స్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీవచ సేవ సంస్థ అధ్యక్షుడు ఉప్పలంచి చంద్రకాంత్ మాట్లాడుతూ..పేదలకు ఆస్తి అనేది చదువు ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ చదువుకుని తమ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అన్ని వర్గాల ప్రజల కోసం శ్రీవచ సేవ సంస్థ ఆధ్వర్యంలో సహాయం చేసే దాతృత్వం ఉన్న దాతల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయ సహకారం అందించిన తిరుమలేష్ కు శ్రీవచ సేవ సంస్థ తరపున చంద్రకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం.



**పెద్దపల్లి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదును పెద్దపల్లి జిల్లాలో మంగళవారం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ సభ్యత్వం స్వీకరించి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వల్లాల జగన్ హాజరై సభ్యత్వాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు మార్చి 25 తేదీలోపు సభ్యత్వాలను స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి,జిల్లా కార్యదర్శి సుంక మహేష్,రవి, సాగర్,సాబీర్ పాషా,శోభన్,ప్రభాకర్ స్వామి లతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మళ్లీ రెచ్చిపోతున్న చైన్ స్నాచర్లు..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 25** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో చైన్ స్నాచర్లు మరోసారి రెచ్చిపోయారు.పట్టపగలే బరితెగించిన చైన్ స్నాచర్లు శివరాంపల్లి సర్వారెడ్డి కాలనీలో నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళ మెడలో ఉన్న బంగారం చైన్ తెంపుకుని పరారయ్యారు.ఈ చైన్ స్నాచింగ్ ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మంగళవారం శుభకార్యానికి వెళ్లిన మహిళ ఇంటికి తిరిగి వస్తుండగా..బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మేడలో చైన్ దొంగలించారు.మహిళ మేడలో చైన్ బలంగా లాగడంతో ఆమె ఒక్కసారిగా కింద పడింది.ఈ క్రమంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.ఘటనపై అత్తాపూర్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడిని పట్టుకునేందుకు సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు ఎన్ని ప్రత్యేక టీమ్?లు ఏర్పాటు చేసినా చైన్ స్నాచింగ్ జరుగుతుండటం..ఆందోళన కలిగిస్తోంది.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు వ్యతిరేకం






**వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘాల రాష్ట్ర నేతల మండిపాటు**

**తుర్కయంజాల్,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలకు వ్యతిరేకమైనదని వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల రాష్ట్ర నేతలు బడ్జెట్ ను సవరించాల్సిందేనని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్ రావు అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఏబీఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.రామచందర్,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్. రాజు,వ్యాకాస జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య వారి ఆధ్వర్యం లో సెమినార్ నిర్వహించారు.సెమినార్ కు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సకల ప్రజల తిరుగుబాటు తప్పదని కార్పొరేట్ కు అనుకూలమైన,పేదల జీవనోపాధిని పెంచలేని బడ్జెట్ ను దేశ ప్రజలు భరించలేరన్నారు.నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం వెలగడం లేదని,నలిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.కరోనా,ఎయిడ్స్ కంటే భయంకరమైన పేదరికం దేశంలో పెరుగుతోందని ఆందోళన వెల్లిబుచ్చారు. 20 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారని,ఈ తరుణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టారని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ,2 లక్షల ఉద్యోగులు ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనలో ప్రభుత్వాల స్థానం ఎక్కడుందో పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్లో పేదోడి తిండి గుంజి,పెద్దోడికి కట్టబెడుతున్నారని పేదల జీవనోపాధిని పెంచకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తాగునీటి అవసరాల కోసం గత బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం రూ.74 వేల కోట్లు మాత్రమే కేటాయించి,కేవలం రూ.20 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని మండిపడ్డారు.మరోవైపు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్రం ఆహార భద్రత కోసం 27శాతం నిధులను కోత విధించిందన్నారు.30 కోట్ల మంది జనాభా భూమిపై శ్రమను చేస్తూ దేశ ఆర్థిక స్థితిని పెంచుతున్నారని గుర్తు చేశారు.వీరికి రెండున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాల్సి ఉంటే కేవలం రూ.80వేల కోట్లు బడ్జెట్ కేటాయించి కేంద్రం చేతులు దులుపుకుంటోందన్నారు. కేంద్రం ఆవాస్ యోజన పథకానికి కేవలం రూ.50 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని దేశంలో పేదోడి సొంతింటి కల ఎలా నెరవేరుతుందని ప్రశ్నించారు. కేంద్రం ప్రతి పేదోడి ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు,రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు కలిపి రూ.15 లక్షలు చొప్పున ఇంటి నిర్మాణం కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు.వచ్చే బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని రైతాంగానికి సబ్సిడీల కోత విధించడం సరికాదని,కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు సరిగ్గా లేవని,సమాజంలో సకల జనులకు సమానత్వంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పేదోడి తలరాతను పెంచే బడ్జెట్ గా ఉండాలని అసమానతలు,పేదరికం లేని బడ్జెట్ కేటాయింపులు జరగడం లేదని విమర్శించారు.ప్రతి కార్మికుడికి రూ.26 వేల కనీస వేతనం అమలు చేయకుండా, విద్యా,వైద్యం,కుటుంబ పోషణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.దేశంలో 500 మంది కుబేరుల వద్ద రూ.324 లక్షల కోట్ల ఆదాయం పోగై ఉందని విమర్శించారు.దేశంలో విద్యా,వైద్యం సైతం వ్యాపార వర్గాల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు.చివరకు భూమిని కూడా ప్రయివేట్ పరం చేసే యోచనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉందని విమర్శించారు.వ్యవసాయరంగం నుండి రూ.70 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతుందని,ఈ తరుణంలో వ్యవసాయ రంగాన్ని కూడా సంక్షోభంలో నెట్టేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు.అందులో భాగంగానే కేంద్ర తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలని గుర్తు చేశారు.ఆ చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు రైతాంగం ఉద్యమించి విజయం సాధించారని చెప్పారు.ఈ పోరాటంలో సుమారు 700 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు కేంద్రం వెనక్కి తగ్గినట్టు చెబుతున్న మరో మార్గంలో ఆ చట్టాలను అమలు చేసేందుకే పూనుకుంటుందని విమర్శించారు.2006లో వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు.దేశంలో 12 కోట్ల మంది రోజుకు రూ.182 ఆదాయంతోనే బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.23 కోట్ల మంది కటిక దరిద్రంలో బతుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎన్ రాజు,చంద్రమోహన్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య,కే జగన్,రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రామచందర్,మధుసూదన్ రెడ్డి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్,డి జగదీష్,జె రుద్రకుమార్,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి కవిత,నర్సిరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పుష్పమ్మ,సిహెచ్ జంగయ్య,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ జంగయ్య,జిల్లా నాయకులు కే.జంగయ్య, శ్యాంసుందర్, తావునాయక్,టీ నరసింహ సిహెచ్ బుగ్గరాములు,సిహెచ్ ఎల్లేష్,మండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్-ఫు టోర్నీలో రామాయంపేట విద్యార్థుల ప్రతిభ




**రామాయంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)**రెండవ ఓపెన్ నేషనల్ కుంగ్ ఫు ఎస్ బిఆర్ కప్ 2025 టోర్నీలో రామాయంపేట షాలిన్ కుంగ్- ఫు విద్యార్థులు ప్రతిభ చాటారు. సంగారెడ్డి వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బాదర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో పలు విభాగాల్లో పథకాలు సాధించారు.కే.శివకృష్ణ గౌడ్ బ్లాక్ బెల్ట్ ఫైట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించగా,చిలుక సురేష్ ఉత్తమ పోరాటాన్ని ప్రదర్శించి బెస్ట్ ఫైటర్ అవార్డును అందుకున్నాడు.అలాగే ఆల్ కలర్ బెల్ట్ ఫైట్ విభాగంలో మాసుల అధ్యశ్రీ గోల్డ్ మెడల్,మాసుల సుహార్షిణి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.ఇప్పటి వరకు తమ శిక్షణతో విద్యార్థులను ప్రోత్సహించిన మాస్టర్ లు పి.సందీప్,ఎ.ప్రశాంత్,విజయ్ స్వామిలకు బెస్ట్ ఇన్‌స్ట్రక్టర్ అవార్డులు లభించాయి. విజేతలకు శిక్షకులు సీనియర్ మాస్టర్ ఏం శ్రీనివాస్,సీనియర్ మాస్టర్ ఎస్కే హైమద్ అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.మరింత మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మృతుడి కుటుంబానికి బాల్యమిత్రుల సహకారం



**శివంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** శివంపేట మండలంలోని పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన కొత్తల శ్రీకాంత్ ఇటీవల మృతి చెందాడు.ఈ విషయం తెలిసిన చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు.శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నవీన్,గేన బోయిన రాజు,కొత్తల మల్లేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



**మందమర్రి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని,వాటి వల్ల భూమిలోని లోపాలను తెలుసుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి,పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు తిరుపతి,శ్రీధర్ లు రైతులకు సూచించారు.మంగళవారం మందమర్రి మండలం శంకరపల్లిలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు భూసార పరీక్షల వల్ల కలిగే ప్రయోజనాలు,మట్టి పరీక్షకు నమూనా సేకరించు విధానం,పరీక్ష అనంతరం రైతులకు అందించు సాయిల్ హెల్త్ కార్డులు,హెల్త్ కార్డుల ద్వారా అందించు సమాచారం,నేల ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించ వచ్చు అనే తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చని అట్టి భూమికి కావలసిన ఎరువులు మాత్రమే వాడి అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు.రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్,మాజీ సర్పంచ్ సల్లూరి సది,కారొబార్ హర్ష,గ్రామ రైతులు అశోక్,శ్రీనివాస్, రాయలింగు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజాపా అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించండి



**మందమర్రి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భాజపా శ్రేణులు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్ -మెదక్ -అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజాపా అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి మాట్లాడుతూ..తెలంగాణలో బిజెపిని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలనేది లక్షలాది మంది ఆశయమన్నారు.ఆచరణ సాధ్యం కానీ,అమలు చేయలేని హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని,పట్టభద్రుడు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు.భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని పట్టభద్రులను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ రొడ్డ మోహన్,పచస్ ప్రబారీలు పైడిమల్ల అరుణ్ కుమార్,జె రాణి,జి గంగ,పి లలిత,సిహెచ్ చంద్ర మౌళి,దుర్గం సత్యంబాబు,కర్రెవుల వినయ్,శ్రీనివాస్,ఎస్ అశోక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**-ముత్తారం మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్**



**పెద్దపల్లి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** పట్టభద్రుల ఎన్నికల్లో ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ ఊట్కూరు నరేందర్ రెడ్డిని గెలిపించాలని ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ కోరారు.మంగళవారం రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మీ ఓట్లను రెండవ నెంబర్ పైన వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని గ్రామంలోని పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మైదం బుచ్చయ్య,మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం,మాజీ ఉప సర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి,నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి,కిషన్ రెడ్డి,చెవుల కోటి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోడిశేల సంతోష్,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నూరి శ్రీకాంత్,కోశాధికారి కన్నూరి వంశీలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాసిపేటను వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దాలి

**జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలాన్ని వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ,జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం,ఎస్సీ కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ లతో కలిసి వయోజన విద్యాశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కాసిపేట మండలాన్ని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు.కాసిపేట మండలంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి వాలంటీర్లను గుర్తించి తగు చర్యలు తీసుకోడం జరుగుతుందని తెలిపారు. 100 రోజులలో 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్పిలు కొండ జనార్ధన్,కె.సుమన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందమరి మార్కెట్లోకి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలి

**మందమర్రి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** మంచిర్యాల నుండి బెల్లంపల్లి ఏరియా వైపు వెళ్లే బస్సులు,హైదరాబాద్ కు వెళ్లే బస్సులను మందమర్రి మార్కెట్ లోని బస్టాండులోకి పునరుద్ధరించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కు జనసేన పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకుడు మాయ రమేష్ వినతిపత్రం అందజేశారు.మంగళవారం వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వెళ్లేందుకు మంచిర్యాల డిపోకు సంబంధించిన రెండు సూపర్ లగ్జరీ బస్సులను నడిపేవారని,అందులో నుండి 8033 బస్సును పూర్తిగా రద్దు చేయడం జరిగిందని,బెల్లంపల్లి నుండి వచ్చే 8023 బస్సు మందమర్రి మార్కెట్ బస్టాండ్ లోకి వచ్చి వెళ్ళేదని,ఇప్పుడు 8023 బస్సు రావడం లేదని,దీంతో హైదరాబాద్ వెళ్ళే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాత్రి సమయంలో సరైన రవాణా సౌకర్యం లేక పాత బస్టాండ్ వెళ్లి బస్సు నిర్ణీత సమయానికంటే మూడు నుంచి నాలుగు గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు.కావున వెంటనే ఈ సమస్యపై మంచిర్యాల డిపో ఆర్టీసీ మేనేజర్ స్పందించి రద్దైన బస్సులు పునరుద్ధరించాలని, మంచిర్యాల



నుండి బెల్లంపల్లి ఆసిఫాబాద్,కాగజ్ నగర్ వైపు వెళ్లేటువంటి బస్సులను మందమర్రి మార్కెట్ బస్టాండ్ లోకి వచ్చే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశాది సురేష్,శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ప్రముఖ బంగారం షాప్ యాజమానుల పరార్.!

**మొన్న గోదావరిఖని నేడు మంథని..**
**మార్చి 6న కూతురు పెళ్లి కోసం 7 తులాల బంగారం ఇచ్చిన ఓ తండ్రి..**
**లబోదిబోమంటున్న బాధిత కుటుంబాలు..**
**న్యాయం చేయాలంటూ భాధితుల డిమాండ్..**




**మంథని,పెద్దపల్లి బ్యూరో(సూర్యరేఖ)** మొన్న గోదావరిఖనిలో ప్రముఖ బంగారం షాపు యాజమని రూ.10 కోట్లతో ఉడాయించాగా మంగళవారం మంథనిలో ప్రముఖ బంగారం షాప్ యజమానులు పరారయ్యారు.ఈ వార్త మంథని పట్టణంలో సంచలనం రేపుతుంది.ఇతర రాష్ట్రానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు మంథనిలో గత 30 సంవత్సరాల క్రితం ఇక్కడ స్థిరపడ్డారు.తండ్రితో పాటు కుమారులు రెండు బంగారం షాపులు ఏర్పాటు చేసి ప్రజలను నమ్మించి,కోట్లు అప్పులు చేసి ఉడాయించినట్లు తెలుస్తుంది.మంథని పట్టణానికి చెందిన ప్రముఖ నాయకుడు తన కూతురు పెళ్లి కోసం ఏడు తులాల బంగారం ఇవ్వగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది.దీంతో అన్నదమ్ములకు ఫోన్ చేయగా కుటుంబ సభ్యులు అందరూ ఫోను స్విచ్ ఆఫ్ చేయడంతో వారు పరారైనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.నాలుగు రోజులుగా సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ రావడంతో షాపూ తెరవకపోవడంతో ఎవరికీ కనిపించకుండా పోవడంతో భాదితులు లబోదిబోమంటున్నారు.ఈ విషయం మంథని పట్టణమంతా వ్యాపించడంతో అతనికి ఎవరెవరు అప్పులు ఇచ్చారు.ఎవరు బంగారం ఇచ్చారు అనే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.ఈ విషయంపై మంథని ఎస్ఐ రమేష్ ను (సూర్యరేఖ దినపత్రిక) వివరణ కోరగా తమకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

## బెల్లంపల్లి ప్రజల చిరకాల కోరిక బుగ్గ రోడ్డు పూర్తి చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్..





**ఎమ్మెల్యే కుధన్యవాదాలు తెలిపిన బెల్లంపల్లి ప్రజలు..**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్..**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 25 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గ భక్తుల సౌకర్యార్థం బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు నూతనంగా వేయడంతో ఆ రోడ్డును పరిశీలించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ. బెల్లంపల్లి పట్టణ ప్రజల కోరిక మేరకు ప్రేమతో అభివృద్ధికి కృషి చేస్తా,బెల్లంపల్లి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రోటోకాల్ ప్రొసీజర్ తోనే అభివృద్ధి, అటవీశాఖ అధికారులతో కొట్లాడాను వేమనపల్లి, చెన్నూరు, రోడ్డు నిర్మించెలా చూడాలి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సహక రించాలి. బెల్లంపల్లి నియోజకవర్గంలో 3 జూనియర్ కళాశాలలు మంజూరు చేయించి స్థలాలు కేటాయిస్తున్నం జిల్లా కలెక్టర్ తో చర్చించాలని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు బుగ్గ రొడ్డును అంకితం చేస్తున్నానని తెలిపారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చొరవతో అటవీ శాఖ పర్మిషన్లు తీసుకువచ్చి 40 యేండ్ల కష్టాలు తీర్చారని వారికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, పట్టబద్దుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్, ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలోని శాంతిఖనిగని ప్రజాభిప్రాయం సేకరణ జీఎం..





**బెల్లంపల్లి,ఫిబ్రవరి 25 (సూర్యరేఖ)** మార్చి 6వ తేదీన నిర్వహించనున్న శాంతిఖని గని లాంగ్వాల్ ప్రాజెక్ట్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు సమీప గ్రామాల ప్రజలు,రైతులు మద్దతుగా నిలవాలని మందమర్రి ఏరియా జీఎంజి. దేవేందర్ కోరారు.మంగళవారం బెల్లంపల్లిలోని పాత జీఎం కార్యాలయంలో గల శాంతిఖని గని ఏజెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.1954వ సంవత్సరంలో ప్రారంభించబడ్డ శాంతిఖని గని 2006వ సంవత్సరంలో పర్యావరణ అనుమతులు పొంది 681.23 హెక్టార్ల విస్తీర్ణంలో 1.167 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో కొనసాగుతున్నట్లు చెప్పారు. భూగర్భ గని కార్యకలాపాల నిర్వహణ కోసం ఎక్కడ అదనపు భూమి అవసరం లేదని తెలిపారు.2018 ఏప్రిల్ 6న కేంద్ర పర్యావరణ, అటవీ,వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ ప్రకటించిన నియమావళి ప్రకారం పర్యావరణ అనుమతులు తీసుకునేందుకు ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ అనుమతులు పొందినట్లు జీఎం దేవేందర్ చెప్పారు. భవిష్యత్తులో లాంగ్ వాల్ ప్రాజెక్టు కొనసాగాలంటే గని సామర్థ్యం 14.34 హెక్టార్లు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.శాంతిఖని గని లాంగ్వాల్ ప్రాజెక్టు ఒక భూగర్భ గని మాత్రమే అని చెప్పారు. దీని ద్వారా 9 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.బెల్లంపల్లి పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టును విస్తరింపజేయాలని సూచించారు.అండర్ గ్రౌండ్ విధానంలోనే లాంగ్వేజ్ టెక్నాలజీ ఉపయోగించి శాంతిఖని గని జీవిత కాలాన్ని పెంచుకునే అవకాశం ఉందన్నారు.కొద్ది రోజులుగా శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఓపెన్ కాస్ట్ గనిగా మారబోతుందన్న ప్రచారం జరిగిందని,ఇది వాస్తవం కాదని చెప్పారు. బెల్లంపల్లిలో ఎక్కడ ఓపెన్ కాస్టు చేపట్టి ఆలోచన సింగరేణికి లేదన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ గనులు వచ్చే అవకాశం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో సింగరేణి చాలా సవాళ్లను ఎదుర్కోబోతుందని స్పష్టం చేశారు. శాంతిఖని గని భవిష్యత్తుకు లాంగ్ వాల్ ప్రాజెక్ట్ విస్తరీకరణ ఒక తొలిమెట్టని తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రూ 3 వేల కోట్లతో లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల పరికరాలను సంసిద్ధం చేసుకునే దిశలో సంస్థ ముందుకు సాగుతున్నట్లు జిఎం దేవేందర్ వెల్లడించారు.ఈ సమావేశంలో మందమర్రి ఏరియా ఎస్ఓటు జిఎంఎం.విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, శాంతిఖని గని ఏజెంట్ ఖాదిర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం..

**మహిళా సాధికారత పోస్టర్ ను ఆవిష్కరించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** కుటుంబం,దేశాభివృద్ధి కొరకు మహిళా సాధికారత ఎంతో అవసరమని,మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మహిళా సాధికారత పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు.కుటుంబం అభివృద్ధి మహిళల చేతిలోనే ఉంటుందని అన్నారు. మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు.మహిళల చేతిలో సంపద ఉంటేనే పొదుపు అధికంగా ఉంటుందని,ఆర్థిక ప్రగతికి పొదుపు చాలా కీలకమని,ప్రతి ఒక్కరు పొదుపు అలవర్చుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఆర్థిక అక్షరాస్యత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయ సూచిక బోర్డు ఏర్పాటు..




**రామగిరి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో గల పురాతన దేవాలయానికి గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం శ్రీ రాజ రాజేశ్వరి స్వామి దేవాలయం సూచిక బోర్డ్ ను దాత సహాయంతో ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ. ఎంతో విశిష్టత కలిగిన సుందిల్ల దేవాలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని జాగరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపాడు.భక్తుల సౌకర్యార్థం దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేసినట్టు తెలిపాడు.

## రెండు బైక్ లు ఢీకొన్న ఘటనలో...విగాం యువకుడు మృతి



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 25 (సూర్యరేఖ)** కన్నేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీగాం గ్రామ పంచాయతీకి చెందిన యువకుడు దుర్గం రాజేష్ (29)బైక్ ప్రమాదంలో మృతి చెందాడు.వివరాలు.. విగాం గ్రామానికి చెందిన దుర్గం రాజేష్,తన సోదరుడు అభిలాష్ తో కలిసి బైక్ పై మల్లీడీకీ వెళ్తుండగా..బెల్లంపల్లి మండలం పెరకపల్లె గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ తన తండ్రి అంజయ్యతో కలిసి దహేగం వైపు వెళ్తున్నారు.ఈ క్రమంలో పోలంపల్లి వద్ద శ్రవణ్ కుమార్ బైక్ పై అతివేగంతో వచ్చి రాజేష్ బైక్ ను ఢీకొడంతో రాజేష్ అక్కడికక్కడే మరణించాడు.అభిలాష్ కు తీవ్రగాయాలయ్యాయి. శ్రవణ్ కుమార్,అంజయ్యాలకు స్వల్ప గాయాలయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.గాయపడ్డ అభిలాష్ ను ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు.రాజేష్ మృతదేహాన్ని (పోస్టుమార్టం) పంచనామా నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు దుర్గం రాజేష్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు.

## నాచారం ఓల్డ్ విలేజ్ లో మిగిలిన సిమెంటు రోడ్లు త్వరలో వేయిస్తాం

**కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**ఉప్పల్,ఫిబ్రవరి 25(సూర్యరేఖ)**నాచారం ఓల్డ్ విలేజ్ లో మిగిలిన సిమెంటు రోడ్లు త్వరగా వేయాలని నాచారం ఓల్డ్ విలేజ్ వాసులు మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఇదివరకే నాచారం ఓల్డ్ విలేజ్ లో సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో కొన్ని రోడ్లు పూర్తి చేయడం జరిగిందని,మిగిలిన రోడ్లు కూడా తొందర్లోనే వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, లాలయ్య,కృష్ణగౌడ్, భరత్,ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి,కట్ట బుచ్చన్న గౌడ్, విట్టల్ యాదవ్, లడ్డు శివరాం,హరిప్రసాద్,ఈశ్వర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ లో మహాశివరాత్రి జాగరణ కార్యక్రమం..





**జాగరణ కార్యక్రమానికి ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ను ఆహ్వానించిన ప్రతినిధులు..**

**ఉప్పల్,ఫిబ్రవరి 25 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈశ్వర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 26 వ బుధవారం రామంతపూర్ వెంకటరెడ్డినగర్ లో మహాశివరాత్రి జాగరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు కీసరి శంకర్ సుధగాని మల్లేష్ గౌడ్,పచ్చిమట్ల అనిల్ కుమార్,లు తెలిపారు.మహాశివరాత్రి జాగరణ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ను ప్రతినిధులు ఆహ్వానించారు. వెంకట్రెడ్డినగర్ బస్ స్టాండ్ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు అభిషేక కార్యక్రమం అనంతరం రాత్రి 8 గంటలకు జాగరణ (ఆర్కెస్ట్రా) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకము ఉంటుందని వెల్లడించారు. వెంకట్రెడ్డినగర్,రామంతాపూర్ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పర్యాటకులను ఆకర్షించేలా కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు..





**అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో మరింత గ్రీనరీ పెంచేలా మొక్కలను నాటాలి..**

**కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ సందర్శించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం,పెద్దపల్లి,ఫిబ్రవరి25(సూర్యరే)** పర్యాటకులను ఆకర్షించేలా కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను,వృక్ష సంపదను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అర్బన్ ఫారెస్ట్ పార్కు సంబంధించిన గేట్ ఆర్చ్,వాకింగ్ ట్రాక్ పనులను పూర్తిచేయాలని అన్నారు.అర్బన్ ఫారెస్ట్ పార్క్ కు సందర్శకులు అధికంగా వచ్చే విధంగా ఏ పనులు చేపట్టాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,అర్బన్ ఫారెస్ట్ పార్కును పర్యాటకులకు ఆకర్షణీయంగా తయారు చేయాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో మరింత గ్రీనరీ పెంచే విధంగా మొక్కలను నాటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ అధికారి శివయ్య,ఫారెస్ట్ రేంజ్ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం..







**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టభద్రులకు అండగా ఉంటుంది..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు.**

**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ నెంబర్ రెండుపై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పెద్దపల్లి అద్వకెట్లతో ప్రైవేట్ టీచర్ల పట్టభద్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ప్రజలందరూ కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించాడు. పట్టభద్రులు అందరూ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి మద్దతు ప్రకటించిన్నట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో అద్వకెట్స్, ప్రయివేటు టీచర్ల పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన పండ్ల దుకాణాలు..




**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మహా శివరాత్రి పండుగ ఉపవాస దీక్షల సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో పండ్ల దుకాణాలు కిటకిటలాడాయి. డజన్ అరటి పండ్లురూ. 100, కర్బుజా రూ. 50,100 కు 4 యాపిల్స్ ను విక్రయిస్తున్నారు. శివరాత్రి పర్వదిన ఉదయాన్నే లేచి స్నానాలను ఆచరించి శివనామ స్మరణతో ఉపవాస దీక్షలు చేపట్టి సాయంకాల సమయంలో భక్తులు ఉపవాసాన్ని పండ్లతో విరమించుకుంటారు. ఈ పండ్లను కొనడానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుముట్టు గ్రామ ప్రజలు వచ్చి తీసుకెళుతుంటారని గత సంవత్సరం విక్రయించిన ధరకే పండ్లను విక్రయిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా అమ్మకాలు బాగా ఉంటాయని ఆశిస్తున్నామన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతుల్లో విద్యాబోధన అందించారు. వీరిలో ప్రధానోపాధ్యాయులుగా మృదుల, డీఈవోగా వినయ్ కుమార్,కలెక్టర్ గా జగదీశ్వరి, అడిషనల్ కలెక్టర్ గా ధనుష్ కుమార్, ఉన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐశ్వర్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,రమేష్, శ్రీనివాస్ చారి, సుచరితరాణి,వందన,దేవయ్య, పాల్గొన్నారు.

## రోడ్డుపై భారీ వాహనం ఇరుకుగా మారిన రోడ్డు..




**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మండల కేంద్రంలో 765 డీజి రోడ్డు పనులలో భాగంగా ఒక సైడు రోడ్డు పనులు పూర్తయినప్పటికీ మరో సైడు పూర్తి కాకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో భారీ వాహనం రోడ్డుపై వెళ్లే సమయంలో మరో వాహనం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రోడ్డు ఇరుకుగా ఉండడంతోనే మరో వాహనానికి వెళ్ళలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఒక సైడు రోడ్డు పనులు పూర్తయినప్పటికీ మరో వైపు రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఇరుకుగా మారిన రోడ్డు పనులు కాస్త ప్రారంభించి పనులను పూర్తిచేసి గ్రామస్తులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు.

## కల్వకుంట స్కూలుపై అసత్య ఆరోపణలు సరికావు..

**ప్రధానోపాధ్యాయురాలు జొన్న గడ్డ మాధురి దేవి**




**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** కల్వకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటన అవాస్తవమని పాఠశాలపై అసత్య ఆరోపణలు మానుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు జొన్న గడ్డ మాధురి దేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ...పాఠశాలలో పదో తరగతి విద్యార్థినితో ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని టాయిలెట్లు శుభ్రం చేసి చేయించారన్న మాట అవాస్తవమన్నారు. పాఠశాలలో సోషల్ సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు ఈనెల 11న వారి కుటుంబ సభ్యులు బాగా లేకపోవడంతో విధులకు హాజరు కావడం లేదన్నారు. విద్యార్థిపై ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడా అనే విషయంపై తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారి వివరణ అడగా విద్యార్థిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. మాపై నిందారోపణలు చేయకుండా చూసుకోవాలని, పాఠశాలలో లిఖితపూర్వకంగా లెటర్ రాసి ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై జిల్లా,మండల విద్యాధికారులు వివరణ కోరారని,ఇట్టి సమస్య విషయంలో ఎలాంటి వాస్తవాలు లేవని ఈ సంఘటన పై పాఠశాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని అధికారులకు వివరణ ఇచ్చామని తెలిపారు. పాఠశాలలో సోషల్ సబ్జెక్టు సంబంధించి ఉపాధ్యాయుడు సెలవులో ఉండడంతో విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఇబ్బందులు గురవుతున్నారని త్వరలోనే తాత్కాలిక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. ఇకనైనా పాఠశాలపై ఆరోపణలు చేయకుండా పిల్లల భవిష్యత్తును కాపాడాలని ఆమె కోరారు.

# మిధాని వర్కర్స్ స్టాఫ్ యూనియన్ సమావేశం..






**మాజీ యూనియన్ ఉపాధ్యక్షులు కేశవరం ఆంజనేయులు సత్కరించిన ప్రతినిధులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 25( సూర్యరేఖ)** మిధాని వర్కర్స్ స్టాఫ్ యూనియన్ సమావేశం సోమవారం రాత్రి కంచన్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగింది.గతంలో యూనియన్ లు పనిచేసిన నాయకులను నూతన కమిటీ ప్రతినిధులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మిధాని వర్కర్స్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షులు శ్రీహరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మాజీ యూనియన్ ఉపాధ్యక్షులు కేశవరం ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ. మిధాని పబ్లిక్ సెక్టార్ తనకంటూ ప్రత్యేకతను సాధించుకుంటూ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు.ఎంతో పురోగతిని సాధించి అగ్రగామిగా నిలిచిన మిధానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి నాయకునిపై ఉందని సూచించారు. మిధాని వర్కర్స్ స్టాఫ్ యూనియన్ ప్రతినిధులు మిధాని అభివృద్ధి కోసం అప్పుడు,ఇప్పుడు కృషి చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు.తాను ఉపాధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను వివరించారు.అనంతరం కేశవరం ఆంజనేయులును మిధాని వర్కర్స్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షులు శ్రీహరి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మిధాని వర్కర్స్ స్టాఫ్ యూనియన్ ప్రతినిధులు పర్వతాలు రెడ్డి,బాల భాస్కర్,సురేష్, రమణ,యాదగిరి,పరంధామయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సవాళ్ళని ఎదుర్కొనేలా విద్యా వ్యవస్థ మారాలి..






**వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 25** మారుతున్న సామాజిక,ఆర్థిక పరిస్థితులు,పట్టణీ కరణ,వాతావరణ మార్పులు, కుటుంబ, వ్యక్తిగత పరిస్థితుల కారణంగా అనేక కొత్త సవాళ్ళు ఎదురవుతున్నాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య అన్నారు.వాటిని ఎదుర్కొనే విధంగా ప్రస్తుత విద్యా వ్యవస్థ లేదని ఆయన అభిప్రాయపడ్డారు.వ్యక్తి సంతులన జీవితం సాగించే విధానాలు అలవర్చుకునేలా విద్యావ్యవస్థ మారాలని ఆయన సూచించారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ ఫాకల్టీ ట్రైనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్,పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసెర్చ్ సెంటర్ 21 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి ముఖ్య అతిథి ప్రసంగం చేసారు.మానసిక,పోషకాహార నాణ్యతలు, వ్యక్తి వికాసంపై ఉండే ప్రభావం అన్న అంశంపై నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలయాల బోధన సిబ్బంది పాల్గొంటున్నారు.ఏ వృత్తిలో ఉన్న వారైనా నిత్యం నేర్చుకునే అలవాటు కలిగి ఉండాలని జానయ్య అన్నారు.తమ విశ్వవిద్యాలయంలోని సిబ్బందికి కూడా స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నమన్నారు. అందుకే విశ్వవిద్యాలయం లో తొలిసారి గా సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్ మెంట్ ని ఏర్పాటు చేసామని తెలిపారు.మనిషి తమ బాధ్యతలు నిర్వర్తించుకుంటూ పోతే అవకాశాలు వాటి అంతట అవే వస్తాయనీ,ఎక్కువ అంచనాలు పెట్టుకుంటే అవి నెరవేరకపోతే నిరాశే మిగులుతుందున్నారు.లక్ష్యాలు ఏర్పర్చుకొని వాటి సాధనకి కృషి చేయాలన్నారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కుప్పకూలిపోవడం వల్ల కూడా నేడు సమాజంలో అనేక సమస్యలు తలెత్తున్నాయని వివరించారు. నేటి ఆధునిక సమాజంలో వివిధ రకాల మానసిక ఒత్తిళ్ళకి ఇటు



యువత అటు ఉద్యోగులు గురి అవుతున్న నేపథ్యంలో వ్యక్తిగత వికాసాన్ని మానసిక స్థైర్యాన్ని పెంపొదించే విధంగా ప్రాథమిక విద్య నుంచే కొన్ని పాఠ్య అంశాలని చేర్చాల్సిన అవసరం ఉందని జానయ్య అభిప్రాయపడ్డారు. అదే విధంగా దేశంలో ఆహార నాణ్యతకి పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వకపోవడం వల్ల కల్తీ ఆహారం దైనందిన జీవితం లో భాగం అయింది అని,దీనిని అరికట్టక పోతే ముమ్ముందు మానవ వనరుల నాణ్యతపై తీవ్ర ప్రభావం ఉంటుందని జానయ్య అన్నారు.ప్రస్తుతం ఆహార భద్రత,రహదారి భద్రతలకి సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయని,వీటిని అధిగమించడంపై దృష్టి సారించాలని ఆల్దాస్ జానయ్య సూచించారు.మనిషి జీవితంలో ఫుడ్,మూడ్ లు అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ హానర్ గా పాల్గొని ప్రసంగించిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ,స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ జి.పద్మజ అన్నారు. ప్రస్తుతం మనుషుల జీవిత కాలం పెరుగుతున్నప్పటికీ జీవితాల్లో నాణ్యత కొరవడిందన్నారు. మొబైల్ ఫోన్ వల్ల సమాచారం అధికం గా అందుబాటులోకి వచ్చి మనుషులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వివరించారు. డిప్రెషన్, యాంక్సైటీ వంటి పదాలని ప్రతి సందర్భానికి వాడటం సరికాదన్నారు.మెరుగైన సామాజిక జీవనం కోసం ఆహారం, మానసిక ఆరోగ్యం ల పై ప్రత్యేక శ్రద్ద పెట్టాల్సిన అవసరముందని పద్మజ అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు,బోధనేతర సిబ్బంది కూడా అనేక ఒత్తిళ్ళకి గురి అవుతున్నారని విశ్వవిద్యాలయ కమ్యూనిటీ సైన్స్ ఫాకల్టీ డీన్ డాక్టర్ వి.విజయలక్ష్మి అన్నారు.వాటిని ఎదుర్కొనేందుకు ఇటువంటి శిక్షణా తరగతులు తోడ్పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది,కోర్సు నిర్వహణ బాధ్యులు డాక్టర్ పి.శ్రీదేవి,డాక్టర్ టి.సుప్రజ,డాక్టర్ పి.జానకీ శ్రీనాథ్, డాక్టర్ జి.స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ దినకర్మ..

**పలువురు రాజకీయ కుల సంఘాల నేతలు హాజరు**

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 25** రాజేంద్రనగర్ నియోజకవర్గం పాత్రికేయులు పోతురాజు రామకృష్ణ మాతృమూర్తి పోతురాజు లక్ష్మమ్మ,ఈనేల 10వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతు ఆరోగ్యం క్షిణించడంతో 16వ తేదీ ఉదయం మృతి చెందింది.సోమవారం 24వ తేదీన దినకర్మ, సంతాప సభ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ లోని తమ స్వగృహంబున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్,ఎమ్మార్పీఎస్ నేత వనం నర్సింహా మాదిగ,క్యాసారం శంకర్ రావు మాదిగ, ప్రేమావతి పెట్ గ్రామ జైభీమ్ జైరామ్ సంఘం సభ్యులు గోల్కొండ రాజ్ కుమార్,ఎడ్లకాడి సూర్యం, ఎడ్లకాడి అనిల్,అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరని ప్రసాద్,కోరని వరప్రసాద్,అడ్వకెట్, రాజేంద్రనగర్ డివిజన్ భాజపా అధ్యక్షుడు జి. బాబురావు, రాజేంద్రనగర్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్లు భుజంగరెడ్డి, వెంకట్, బాలమురళి కృష్ణ,సుజీవన్




రెడ్డి,నర్సింహా, రవికుమార్, బుచ్చన్న, సతీష్, నర్సింహా, గణేష్,రాజేష్, వెంకటేష్, విజయ్, పలువురు అధికారులు, హాజరై ఆమే చిత్ర పటం వద్ద పుష్పాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం రామకృష్ణ కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యాన్ని ఇచ్చారు. గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోతురాజు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించిన,ఓం సాయి భజన మండలి బృందం వారు ఎల్లమయ్య,శ్యామ్ కుమార్, అద్వర్యంలో ఆలపించిన గీతాలు అందరిని కంటతడి పెట్టించాయి.

## కరాటే పోటీల్లో నస్కల్ విద్యార్థుల ప్రతిభ..




**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ షాలిన్ కింగ్ - పూకరాటే వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 23 న సంగారెడ్డిలో జరిగిన టవర్నమెంట్ లో నస్కల్ కింగ్ - పూ విద్యార్థులు తమ ప్రదర్శనను కనబరిచారు.ఈ పోటీలలో విద్యార్థులకు 6 గోల్డ్ మెడల్స్ 8 సిల్వర్ మెడల్స్ 3 బ్రౌన్ మెడల్స్ సాధించారు.మాస్టర్ స్వామి గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు. అందుకుగాను గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ హెల్ప్ ఆర్గనైజర్ పోచయ్య విద్యార్థులను అభినందించారు.

## ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో పూర్ణాహుతి,అన్న ప్రసాద వితరణ





**ఉప్పల్,ఫిబ్రవరి 25 (సూర్యరేఖ)**ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో వార్షికోత్సవ కార్యక్రమాల సందర్భంగా మంగళవారం పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్షపతి, రాజుగోపాల చారి, శ్రీను,పల్లెర్ల గోపి,చోల్లెటి బ్రహ్మ చారి పురుషోత్తం, శ్రీధర్,రాజ మల్లేశ్ చారిశామీర్ పేట హనుమంతు రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్, శ్రీనివాస్ రావు,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావయ,మామిల్ల బాల్ రాజు,శ్రీనివాస్, మల్లేశ్, మహేష్, సంతోష్ సాయి, శివ, ఉపేందర్,దువ్వల రమేశ్,శ్రీకాంత్ చారి, పాపయ్యగౌడ్,బుడిగె మల్లేశ్, ముదిగొండ రవి,జంగయ్య,తురాయి దాస్, మహేందర్, కృష్ణ,నరసింహ చారి,బాల్ రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపు లేటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్ లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎంసిఏ క్రైస్తవ సేవా సంస్థ అధినేత అరెస్టు అక్రమం..

**క్రైస్తవ ధర్మ ప్రచార సమితి పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేము మత్తయ్య**

**హైదరాబాద్,ఫిబ్రవరి 25(సూర్యరేఖ)**కొందరు వైఎంసిఏ షాపుల కిరాయి ఎగవేతదారులు కోర్టును తప్పుదోవ పట్టించి,క్రైస్తవేతరులతో కలిసి వైయంసిఎ అభివృద్ధిని అడ్డుకొని, క్రైస్తవుల సౌకర్యం కొరకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటులో భాగంగా చేస్తున్న వైయంసిఎ మేనేజ్మెంట్ పై తప్పుడు పిర్యాదు చేశారు.ప్రభుత్వ అధికారిక లీజు నిర్వహణ హక్కుదారులు,వైఎంసిఏ అధ్యక్షులు జయకర్ డానియల్,లేనార్డ్ తదితరులపై తప్పుడు కేసులపై పోలీసులు అరెస్టు చేయడం దారుణం,ఈ విషయంలో రేవంత్ రెడ్డి అనుచరులు, హిందూ సంస్థల వ్యక్తులు కుట్రలు చేయడాన్ని క్రైస్తవ దర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య తీవ్రంగా ఖండించారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా సేవాకార్యక్రమాలు,చర్చిలు,క్రైస్తవ సంస్థలకు,క్రీడలు,విద్యా ,వసతి సౌకర్యాలను కుల మతాలకు అతీతంగా అందిస్తున్న క్రైస్తవ సంస్థ వైఎంసిఏ నిర్వాహకులైన దళిత క్రైస్తవులను ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా చట్ట విరుద్ధంగా,నిర్దాక్షిణ్యంగా హైదరాబాద్ పోలీసులు రిమాండ్ చేయడం.తప్పుడు సెక్షన్లపై కేసు నమోదు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.వెంటనే తెలంగాణ ప్రభుత్వం,మైనారిటీ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి క్రైస్తవులకు క్షమాపణలు వారిని బేషరతుగా విడుదల చేయాలి, అత్యుత్సాహం పోలీస్ అధికారులను సిపి హైదరాబాద్,డిసిపి సికింద్రాబాద్,ఎసిపి సిఐ గోపాలపురం పోలీసులను సస్పెండ్ చేయాలని జెరూసలేము మత్తయ్య డిమాండ్ చేశారు.

## పంచలోహ సహిత నాగభరణం,గోముఖ ధార శివాలయానికి అందజేత



**శివంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** మాఘ బహుళ ఏకాదశి సందర్భంగా మెదక్ జిల్లా శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గల అతి పురాతన దేవాలయం శ్రీ విఘ్నేశ్వర పార్వతి సహిత సోమేశ్వర స్వామి సన్నిధిలోకి హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌనీ శివకుమార్ గౌడ్ దంపతులు పంచలోహ సహిత నాగాభరణం గోముఖ దార సమర్పించడం జరిగింది.

# బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయరా..!

**శ్రీపాద ట్రస్టు ద్వారా ఒక్కరికైనా సాయం చేసిండ్లా..**
**చిన్నసారు పుట్టిన రోజున బీద బిడ్డ గుర్తుకు రాలేదా..**
**40 ఏండ్ల అధికారానికి కాటారమే కేంద్ర బిందువు..**
**అబద్దాలతో సాయం చేసే స్థితిలో లేకుండా చేసిండ్లు..**
**కులాలను వాడుకోవడం తప్పా పైసా సాయం చేయరు..**
**మంత్రి దుద్దిల్ల కుటుంబం పై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం..**



**మంథని,పెద్దపల్లి బ్యూరో(సూర్యరేఖ)**తన ఉన్నత విద్యకు ఆర్థిక స్థోమత అడ్డుగా ఉందని,మెడికల్ సీటు వచ్చినా ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న ఓ బీదబిడ్డకు సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు రావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న అనే బీద బిడ్డకు మెడికల్ సీటు వచ్చిందని,అయితే ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని,తన తండ్రి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడని సాయం చేయాలని నెల రోజుల క్రితం సోషల్ మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలు చక్కర్లు కొట్టాయని ఆయన తెలిపారు.అయితే రెండు రోజుల క్రితం శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారని,ఈ వేడుకలు నిర్వహించిన వారిలో ఎక్కువగా బీసీ,ఎస్సీ బిడ్డలే ఉన్నారన్నారు.అయితే వేడుకలు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీద బిడ్డ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా ఆ బీద బిడ్డకు సాయం చేస్తారని అనుకున్నానని, కానీ అలాంటి ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. స్వాతంత్రం వచ్చిన 78ఏండ్ల చరిత్రలో ఏనాడైనా శ్రీపాద ట్రస్టు ద్వారా ఒక్క పేదవాడికి సాయం చేశారా అని ప్రశ్నించారు.అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సింహబాగంలో కాటారం మండలం కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇస్తుందని,అలాంటి మెజార్టీ ఇచ్చే కాటారం మండలంలోని ఏ ఒక్కరికైనా సాయం చేశారో చెప్పాలన్నారు.కేవలం మూడు ఓట్లు ఉన్న ఆ కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇవ్వడంలో కాటారమే కీలక పాత్ర పోషించిందన్నారు.అలాంటి కాటారం మండల కేంద్రానికి చెందిన ఓ బీద బిడ్డ తనకు సాయం చేయాలని కోరితే సాయం చేయకపోవడం విడ్డూరమన్నారు. తాను పదేళ్ల కాలంలో మెడికల్ సీట్లు వచ్చిన కనీసం ఐదుగురికి ఫీజు కట్టానని,మరికొంత మంది బీద బిడ్డలకు అమెరికా వెళ్లేందుకు సాయం చేశానన్నారు.కానీ తనపై అబద్దాలు,అబండాలు వేసి సమాజానికి దూరం చేశారని, కనీసం సాయం చేయలేని స్థితికి తీసుకువచ్చారని అన్నారు. బీదబిడ్డ జ్యోత్స్న మెడికల్ సీటు కోసం తాను సాయం చేయలేని పరిస్థితిలో ఉన్నానని,ఆ కుటుంబం తనను క్షమించాలన్నారు.ఓట్లు వస్తెనే నోట్ల కట్టలతో వచ్చే నాయకులు కలెక్షన్ కోసం కార్యాలయాలు సైతం ఏర్పాటుచేశారని ఆయన ఆరోపించారు.అనేక ఏండ్లుగా అమెరికాలోనే ఉంటున్న దుద్దిళ్ల కుటుంబం తమ ఏ సంస్థ ద్వార నైనా బీద బిడ్డకు సాయం చేసే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచన చేయలేదని,ఈ మట్టిలో పుట్టిన వాళ్లు ప్రజాప్రతినిధులైతే ఏ విధమైన పాలన ఉంటుందో,మట్టితో సంబంధం లేకుండా ఉన్న వ్యక్తులకు అధికారం ఇస్తే ఎలా ఉంటారో ప్రజలు గమనించాలన్నారు.మన ఆకలి,కష్టాలు తెలియని వాళ్లు నోట్లతోనే అధికారం వస్తుందనే ఆలోచనలో ఉన్నారని,కులాలను వాడుకుంటారే తప్ప పైసా సాయం చేయరన్నారు.ఇప్పటికైనా ప్రజలు గమనించి ఆలోచన చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశాలు జారీ





**మహాశివరాత్రి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి..**
**గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు..**
**ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్,మెదక్ ఆర్డీవో రమాదేవి,నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,డీఎస్పీ ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల**
**- హరిత హెూటల్ నందు రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**కొల్చారం,ఫిబ్రవరి 25(సూర్యరేఖ)** మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని,జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు.



జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని,నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**-మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు..**

**- 2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం...**

ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు,4 అంబులెన్స్ లు,251మంది వైద్య సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు,టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు.144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు,12 జల్లు స్నానాలు,27 ట్యాంకర్లు సిద్ధం.చెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు,5 ఆటోలు సిద్ధం చేశారు

**- పోలీసు బందోబస్తు..**

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు,20 మంది సీఐలు,61మంది ఎస్సైలు,45మంది ఏఎస్సైలు,96మంది హెడ్ కానిస్టేబుళ్ళు,301మంది కానిస్టేబుళ్లు,91మంది మహిళా కానిస్టేబుళ్లు,252మంది హెూంగార్డులు, 14మంది మహిళా హెూంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు భాగంగా జోరుగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శివంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** మెదక్,కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సూచన మేరకు మండల కేంద్రమైన శివంపేటలో ఓటర్లను కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేని ప్రభుత్వ ఉద్యోగాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 13 నెలల్లోనే ఇచ్చిందని,55 వేల ఉద్యోగాలు ఇచ్చిన సంగతి గుర్తుచేశారు.మరిన్ని ఉద్యోగాల కల్పన కొరకు,అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,బిజిలిపురం సత్తయ్య,వంజరి గౌరీ శంకర్,కములయ్య గారి వెంకటేష్,బాసంపల్లి ప్రభులింగం గౌడ్,దేవనబోయిన కృష్ణ,మెతుకు మల్లేష్,కమ్మరి ఆచారి,వర్రె మల్లేష్ యాదవ్,షేక్ అలీ,బిస్కుందు నాగేష్,వజ్జె నాగేష్,ఇసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,లస్కరి ఆంజనేయులు,బిస్కుందు సంతోష్ కుమార్,మహమ్మద్ షబ్బీర్ పాషా,మహేష్ యాదవ్,మ్యాస నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయల జాతరకు సిద్ధం



**పాపన్నపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** ప్రసిద్ధ ఏడుపాయల వనదుర్గమ్మ పుణ్యక్షేత్రానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.మంజీరానది ఏడుపాయలుగా చీలి ప్రవహించడంతో ఈ ప్రదేశానికి ఏడుపాయల అని పేరొచ్చింది.దేశంలోనే రెండో వనదుర్గా ఆలయంగా ప్రాచుర్యం పొందింది.ఏటా జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు,మహారాష్ట్రలకు చెందిన లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మను దర్శించుకుంటారు.బుధవారం నుంచి వేడుకలు షురూ కానున్నాయి.ఏడుపాయల ఆలయం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్‌పల్లి శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో ఉంది.ఓ నదీపాయ ఒడ్డున రాతిగుహలో అమ్మవారు స్వయంభూగా వెలిసింది.నల్లసరపు రాతిపై చెక్కిన అమ్మవారి రూపం భక్తులను ఆకట్టుకుంటుంది.జాతర సందర్భంగా అమ్మవారిని స్వర్ణకిరీటం,వజ్ర వైఢుర్యాల నగలతో అలంకరిస్తారు.ఓ వైపు ఆధ్యాత్మికతను పంచుతూనే మరోవైపు ఆహ్లాదాన్ని పంచుతోంది.ఆలయం వెనక ఉన్న గుట్టపై ఉన్న మునిపుట్ట,ఆలయం సమీపంలో నిజాం కాలంలో నిర్మించిన వనదుర్గా ప్రాజెక్టును సందర్శిస్తుంటారు.

**మూడు రోజులు వేడుకలు..**

జాతరలో బోనాలు,ఎడ్ల బండ్లు,పటాలు,పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల సిగాలు, తెలంగాణ సంస్కృతికి అద్దం పడతాయి.మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర పర్యాటక ఉత్సవంగా నిర్వహిస్తోంది.ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పణతో వేడుకలకు శ్రీకారం చుడతారు.రెండో రోజు గురువారం సాయంత్రం ప్రధాన ఘట్టం బండ్ల ఊరేగింపు ఉంటుంది.చివరి రోజు శుక్రవారం రాత్రి రథోత్సవం ఉంటుంది.భక్తుల సౌకర్యార్థం షామియానాలు,తాగునీటి కుళాయిలు, తాత్కాలిక శౌచాలయాలు,పార్కింగ్ స్థలాలు,ప్రత్యేక క్యూలైన్లు,జల్లు స్నానాలకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

**400 ప్రత్యేక బస్సులు..**

ఏడుపాయల జాతరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో మెదక్ రీజియన్ నుంచి 400 ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపించనుంది.ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగే వేడుకలకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణ ప్రాంగణలను శుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీరు,ఇతర సౌకర్యాలు కల్పించనున్నారు.టేకులగడ్డ బస్టాండ్ నుంచి ఆలయం సమీపానికి 10 ఉచిత సర్వీసులను నడిపించనున్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై.అశోక్ కుమార్ ను గెలిపిద్దాం....



**శివంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** ఎమ్మెల్సీ ఎన్నికలలో నిజాయితీ పరుడు ఉపాధ్యాయునిగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన వై.అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు నమోదు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..అశోక్ కుమార్ తెలంగాణ ఉద్యమ సమయంలో జేఏసీ చైర్మన్ గా వ్యవహరించారని ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన గల వ్యక్తి అని ఆయనను గెలిపిస్తే తప్పకుండా సమస్యల పట్ల మండలిలో గళం విప్పుతాడని అన్నారు.కావున మొదటి ప్రాధాన్యత ఓటు వై.అశోక్ కుమార్ కు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలు గౌడ్,టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్,ఉపాధ్యాయ పత్రిక మాజీ ఎడిటర్ పురుషోత్తమశర్మ,యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు,మండల ప్రధాన కార్యదర్శి వరగంటి సంతోష్ కుమార్,సభ్యులు జీవారత్నంలు పాల్గొన్నారు.

## విరాళాలతో సీతయ్య గుడి అభివృద్ధి....

**శివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు......**



**రామాయంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం (సీతయ్య గుడి)శివరాత్రికి ముస్తాబైంది..పట్టణంలో అతి ప్రాచీనమైన గుడిలో సీతయ్య గుడి ఒకటి..అయితే గుడిలో కొన్ని సౌకర్యాలు లేని కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా దేవాలయ కమిటీ సభ్యుల సూచన మేరకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి గుడిని అభివృద్ధి పరిచారు..ప్రతి సంవత్సరం మహాశివరాత్రికి భక్తులు ఈ గుడికి తండోపతండాలుగా వచ్చి భోలా శంకరుని కరుణాకటాక్షములు పొందుతారు..పట్టణములో సీతయ్య గుడి అంటే తెలియని వారు ఉండరు..రామాయంపేట పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సరాపు సౌభాగ్య శ్యాంసుందర్,కొత్త శ్రీనివాస్,కొత్త నాగరాజు,స్వర్గీయ గద్దె బాల కిష్టయ్య-రుక్కమ్మ,పబ్బ శ్రీనివాస్,దివంగత బాజా నరసింహులు-లక్ష్మి,కటికె శివలాల్ తదితర దాతలు ముందుకు వచ్చి దేవాలయంలో పెండింగ్లో ఉన్న పనులను తమ సొంత ఖర్చులతో పూర్తి చేయించారు.బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రామాయంపేట పట్టణంలో ఉన్న శివాలయాలు ముస్తాబు అయ్యాయి.రంగురంగుల విద్యుత్ దీపాలతో, కాంతులతో,వివిధ రకాల పూలతో దేవాలయాలను అలంకరించారు.బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు శివాలయానికి వచ్చి అభిషేకాలు చేయనున్నారు.

# మార్చి 20లోపు రోడ్లు,డ్రైన్ పనులు పూర్తి చేయాలి..







**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**
**టీబీ అనుమానితులలో ప్రతి ఒక్కరికి పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి..**
**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా పటిష్ట కార్యాచరణ..**
**రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**రామగుండం,పెద్దపల్లి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన రోడ్డు,డ్రెయిన్ అభివృద్ధి పనులు మార్చి 20 లోగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద రామగుండం నగరంలోని లక్ష్మీనగర్,కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను,5 కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రెయిన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి,మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం అడ్డగుంటపల్లెలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు.అర్బన్ ప్రైమరీ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఎప్పుడు జరుగుతాయో అంచనా వేస్తూ వివరాలు నమోదు చేయాలని,ప్రసవానికి సమీపంలో గల గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఎన్.సి.డి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్ చేయాలని అన్నారు.అనంతరం రామగుండం నగర పురపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీబీ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఒకేసారి జనం అధికంగా గుమి కూడ కుండా,ప్రణాళిక బద్ధంగా అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్,ఈఈ రామన్,ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాల





**పదోవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ**
**ప్రిన్సిపాల్ సారా తస్నీమ్**

**మందమర్రి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ అన్నారు.మంగళవారం మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి,ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు (సయొనారా) సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాలకు,విద్యార్థులకు మధ్య ఉన్న అనుబంధానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చడంలో అమూల్యమైన కృషిచేసిన తమ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సందడి చేస్తూ ప్రదర్శించిన చిరస్మరణీయమైన సాంస్కృతిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ మాట్లాడుతూ..పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా,పట్టుదల,ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని,మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరాలని,పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థతలతో పాటు అనుభవజ్ఞులైన 25 మంది ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నారని,వారి కృషితోనే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలను సాధిస్తూ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 194 మోడల్ పాఠశాలలు ఉన్నాయని, రాష్ట్రంలోనే మొదటి స్థానంతో మన పాఠశాల పేరు మారు మ్రోగాలని,ప్రతి ఒక్క విద్యార్థి జిపిఏ సాధించి మందమర్రి మోడల్ పాఠశాల పేరును ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో వారు సాధించిన విజయాలు, ఎదుగుదలపై గర్విస్తూ వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా రానున్న విద్య సంవత్సరానికి 6 వ తరగతిలో ప్రవేశానికి గాను 100 సీట్లకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మార్చ్ 10 వ తేదీన వరకు గడువు పొడగించడం జరిగిందని,ఈ సదవకాశాన్ని మండలంలోని ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,400 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి......







## పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జ్ఞానప్రకాష్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 25** విద్యార్థులు విద్యా,క్రీడల్లో రాణిస్తూ దేశం గర్వించే ఉత్తమ పౌరులుగా ఎదగాలని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జ్ఞానప్రకాష్ పిలుపునిచ్చారు.పశువైద్య విశ్వవిద్యాలయంలో శనివారం ప్రారంభమైన మూడవ ఇంటర్ కాలేజిట్ క్రీడా సాహితీ, సాంస్కృతిక పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి డాక్టర్ జ్ఞానప్రకాష్ మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు సరి సమానంగా క్రీడల్లోనూ రాణించాలని,క్రీడల వలన వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, మానసిక ఆరోగ్యం మెరుగువుతుందని తెలియజేశారు.బోధన బోధనేతర సిబ్బందికి కూడా క్రీడలు పని ఒత్తిడిని దూరం చేసే మెడిసిన్ వలే పనిచేస్తాయని,నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీరక మానసిక దృఢత్వం పెరిగి దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరబోవని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ క్రీడలను క్రమం తప్పకుండా నిర్వహించడానికి కృషి చేస్తానని ఉపకులపతి హామీ ఇచ్చారు.అనంతరం ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల నుందించారు. విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ. వివిధ కళాశాలల నుండి ఈ స్పోర్ట్స్ మీట్ కి విచ్చేసి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను,అధ్యాపకులని అభినందించారు.ప్రతిరోజు చదువుతోపాటు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించడం వలన మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం పెంపొందిస్తాయని తెలియజేశారు.విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ...ఈ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు అధ్యాపకులకు ఈ స్పోర్ట్స్ మీట్ ఎన్నో మధురానుభూతుల్ని మిగిల్చిందని తెలియజేశారు. ఈ క్రీడల్లో విద్యార్థులు ప్రదర్శించిన స్పోర్ట్స్ మ్యాన్షిప్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఓడిపోయిన విద్యార్థులు నిరుత్సాహ పడకుండా అసలు క్రీడల్లో పాల్గొనడమే మొదటి విజయం అని పిలుపునిచ్చారు.ఈ క్రీడల్లో పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్, మామునూరు, కోరుట్ల, కామారెడ్డి పెబ్బేరు కళాశాలల నుండి 250 విద్యార్థినీ విద్యార్థులు 100 బోధన సిబ్బంది,75 బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. రాజేంద్రనగర్ కళాశాల ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచింది.

## శ్రీశ్రీ చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు



**ఉప్పల్,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** ఉప్పల్ చిల్కానగర్ లోని శ్రీశ్రీశ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ శివరాత్రి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం గురించి ఎక్కడెక్కడ ఏ ఆలయాలు వస్తున్నాయని,ఎప్పటి వరకు ఆలయ నిర్మాణం పూర్తవుతుందని ఆలయ నిర్మాణ అధ్యక్షుడు దాసరి కృష్ణను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రభాకర్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,గోనె శ్రీకాంత్,గోనె అంజయ్య,పలుగుల యాదగిరి,అజయ్ గుప్త, పాల్వంచ విట్టల్,సంగి స్వామి యాదవ్,తిరుపతి సత్యనారాయణ, రామరాజ్ యాదవ్, శామిర్పేట చంద్రయ్య,బోడ విద్యాసాగర్,ముత్యాల కృష్ణారెడ్డి, పి.రాంరెడ్డి,గుర్రాల మల్లేష్, ఓర్సు శేఖర్,బాలకిషన్,నాంపల్లి అశోక్,పైడిపాల సాయిలు, కావాలి నర్సింహ, రామచందర్,అడ్డగట్ల భవానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**రామాయంపేట,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** ఈ నెల 27న నిర్వహించే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామాయంపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో సన్నాహక సమావేశాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్,ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ లు మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని అన్నారు.అభివృద్ధి అనేది కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని వారు అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో 56 వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ వేయడం జరిగిందని వారు తెలిపారు.10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పూర్తి కుంటు పడిందని అన్నారు.అభివృద్ధి జరగాలన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న అది కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మెదక్ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,టీపీసీసీ రాష్ట్ర నాయకుడు సుప్రభాతరావు,టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి,గజవాడ నాగరాజు, మనోహరాబాద్ మహిపాల్ రెడ్డి,యుగంధర్,కంభంపాటి విప్లవ కుమార్,చిలక గంగాధర్, అనిల్,పోచమ్మల అశ్విని శ్రీనివాస్,దేమే యాదగిరి,అల్లాడి వెంకటేష్,మామిడి సిద్ధ రాములు,ఎనిశెట్టి సంతోష్,అశోక్,పుట్టి సందీప్,చింతల సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ లకు కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఏఎస్పీ చైతన్య రెడ్డి




**కామారెడ్డి,ఫిబ్రవరి25(సూర్య రేఖ)** కల్లు దుకాణాలలో 18 ఏళ్ల లోపు పిల్లలకు కల్లు విక్రయిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ చైతన్య రెడ్డి హెచ్చరించారు.మంగళవారం కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని కళ్ళు కాంపౌండ్ దుకాణాల యజమానులతో ఏఎస్పీ చైతన్య రెడ్డి సమావేశం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..ప్రతి కల్లు దుకాణాల్లో కనీసం 6 సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.18 ఏళ్ల వయసులోపు పిల్లలకు కల్లు దుకాణాల్లోకి రానివ్వకూడదని, పిల్లలకు కల్లు కూడా విక్రయించవద్దని ఆదేశించారు.కాంపౌండ్ లో చిన్న పిల్లలు కనబడితే ఆ కాంపౌండ్ యజమానులపై చట్టపరిమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కామారెడ్డి పట్టణంతోపాటు రూరల్ గ్రామాల కల్లు దుకాణాల నిర్వాహకులతో పాటు పోలీసులు పాల్గొన్నారు.కాగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రొద్దున్నే 18 ఏళ్ల లోపు పిల్లలు పలు కల్లు దుకాణాల్లో కల్లు సేవిస్తున్నారు.కామారెడ్డి రూరల్ గ్రామాలలో మోతాదుకు మించి కల్లులో కల్తీ కలిపి విక్రయిస్తున్నారు.మత్తుకు అలవాటు పడి యువత జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు.కళ్ళు మూసేదారులు మాత్రం కోట్లకు పడగలేత్తుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని యువతను కాపాడాలని కామారెడ్డి ప్రజలు కోరుతున్నారు.కామారెడ్డి రూరల్ గ్రామాలలో రామేశ్వర్ పల్లి, భవానీపేట్,గర్గుల్ గ్రామాలలో మోతాదుకు మించి మత్తు పదార్థాలు కలిపి కల్లును విక్రయిస్తున్నారు.



# ఓటీటీలో 'మద్రాస్‌కారణ్' తెలుగు వర్షన్

మెగా డాటర్ నిహారిక కొణిదెల తమిళ సినిమా తెలుగులో ఓటీటీ వేదికగా విడుదల కానుంది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. సంక్రాంతి కానుకగా జనవరి 10న 'మద్రాస్‌కారణ్' చిత్రం కోలీవుడ్‌లో విడుదలైంది. ఈ మూవీలో షేన్ నిగమ్, కలైయరాసన్ హీరోలుగా నటించారు. థియేటర్లలోకి వచ్చి నెల రోజులు కూడా గడవకముందే తమిళ్ వర్షన్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇప్పుడు తెలుగు వర్షన్‌ను మేకర్స్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.
వాలిమోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బి.జగదీష్ నిర్మించారు. తమిళ్‌లో ఈ సినిమాకు మిశ్రమ స్పందన లభించింది. విశాల్ మదగజరాజ మూవీ హిట్ టాక్ రావడంతో ఈ సినిమాకు కాస్త క్రేజ్ తగ్గింది. శివరాత్రి పండుగ కానుకగా ఫిబ్రవరి 26న 'ఆహా'లో 'మద్రాస్‌కారణ్' సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ కోసం సుమారు రూ. 5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. అయితే, కోటి లోపే వసూళ్లను రాబట్టడంతో నిర్మాతలకు భారీ నష్టాలను తెచ్చిపెట్టింది.

ఏడేళ్ల తర్వాత రొమాంటిక్ పాత్రతో రీఎంట్రీ

సుమారు ఏడేళ్ల తర్వాత 'మద్రాస్‌కారణ్' సినిమాతో తమిళ్‌లో నిహారిక రీఎంట్రీ ఇచ్చింది. 2018లో విజయ్ సేతుపతి నటించిన ఒక సినిమాతో ఆమె కోలీవుడ్‌కు పరిచయం అయింది. అయితే, ఆమెకు పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఇప్పుడు మద్రాస్‌కారణ్ మూవీలో మీరా అనే యువతిగా గ్లామర్ రోల్‌లో నిహారిక కనిపించింది. ఒక రొమాంటిక్ సాంగ్‌లో కూడా ఆమె నటించింది. ఈ పాటలో అటు రొమాన్స్, ఇటు డ్యాన్సులో నిహారిక రెచ్చిపోయిందని చెప్పొచ్చు. తెలుగులో సినిమాల్లో నటించింది కానీ ఈ తరహా యాక్టింగ్ మాత్రం ఎప్పుడూ చేయలేదు. ఇందులోని సాంగ్ చూసి మెగా ఫ్యాన్స్ స్టన్ అయిపోయారు. ఎందుకంటే రొమాన్స్ .. ఆ రేంజులో ఉంది మరి! ఈ సినిమాతో హీరోయిన్‌గా హిట్టు కొట్టాలని నిహారిక ప్లాన్ చేసుకుంది. కానీ, ఫలితం మరోలా వచ్చింది.



# అప్సర రాణి 'బ్లడ్ రోజస్' ఫస్ట్ లుక్ రిలీజ్

రంజిత్ రామ్, అప్సర రాణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా బ్లడ్ రోజస్. ఎంజిఆర్ దర్శకుడు. టీబీఆర్ సినీ క్రియేషన్స్ లో హరీష్ కె నిర్మాతగా వ్యవహరించారు. మహా శివరాత్రి సందర్భంగా చిత్ర ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. క్రైమ్ థ్రిల్లర్, యాక్షన్ కథతో ఈ సినిమాని తీశారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. దాదాపు షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే జరిగింది.

# తెలుగు తెరపై మరో కొత్త హీరోయిన్

టాలీవుడ్ స్క్రీన్ కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకరి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 మూవీలో హీరోయిన్‌గా భైరవి నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్ లెవల్ లో ఉండబోతున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు.శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో సీనియర్ నటీనటులు రఘుబాబు, పృధ్వి, ప్రభావతి తదితరులు నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ... "ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్ గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్ గా ఉండబోతోంది. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని ఖచ్చితంగా చెప్పగలము. ప్రస్తుతం మా మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్నది. త్వరలోనే సినిమా టైటిల్, విడుదల తేదీ ప్రకటిస్తాం." అని అన్నారు.





# గ్రామీణ నేపథ్యంలో 'ప్రేమకు జై'

అనిల్ బురగాని, ఆర్.జ్వలిత జంటగా నటించిన చిత్రం 'ప్రేమకు జై'. మల్లం శ్రీనివాస్ దర్శకత్వంలో అనసూర్య నిర్మించిన ఈ చిత్రం మార్చిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకకు దర్శక%-%నిర్మాత సాయి వెంకట్ అతిథిగా హాజరై, ఈ సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. మల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ%-%"గ్రామీణ నేపథ్యంలో ఓ వాస్తవ ఘటన ఆధారంగా ఈ సినిమా తీశాం. హీరో అనిల్ బురగాని, హీరోయిన్ జ్వలిత చాలా బాగా చేశారు. ప్రతి ఒక్క ఆర్టిస్టు, టెక్నీషియన్స్ కృషి, సపోర్ట్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. క్వాలిటీ విషయంలో నిర్మాత ఎంతో సహకరించారు. 'ప్రేమకు జై' సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుకుంటున్నాం." అని అన్నారు. కో ప్రోడ్యూసర్: మైలారం రాజు మాట్లాడుతూ.. యూత్ కు నచ్చే సబ్జెక్టును దర్శకుడు చాలా బాగా తెరకేక్కించారు. వచ్చే నెలలో థియేటర్లలో విడుదల కానున్న 'ప్రేమకు జై' సినిమాను చూసి ప్రతి ఒక్కరూ జై కొడతారని ఆశిస్తున్నాము." అని అన్నారు.
హీరోహీరోయిన్లు అనిల్ బురగాని, ఆర్ జ్వలిత మాట్లాడుతూ.. ఇంత మంచి సినిమాలో తమకు అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజతలు తెలిపారు. సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. 'ప్రేమకు జై' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు అధిరే అభి, నిర్మాత ఎమ్ ఆర్ చౌదరి వడ్లపట్ల, నిర్మాత చందర్ గౌడ్, దర్శకుడు లారెన్స్ పలువురు సినీ ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెలలో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,